## కోరుట్ల ప్రభుత్వ భూముల రక్షణ ఆరు పథకాల అమలుపై

# పోరాటం చేస్తున్న కోరుట్ల బిజెపి పట్టణ శాఖ

**ప్రజలకు ప్రభుత్వం అందిస్తానన్న పథకాల ప్రజలందరికీ అందే వరకు భారతీయ జనతా పార్టీ నిరంతర పోరాటం**

**షణ్ముఖ వెలుగు కోరుట్ల క్రైం ప్రతినిధి జులై 25 :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల గురించి అలాగే కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కు బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు

**కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలు**

రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా గృహలక్ష్మి పథకం మహిళలకు 2500 రూపాయల ఆర్థిక సాయం అందించాలని పాత పెన్షన్స్ వచ్చే వారికి 2500 పెన్షన్ 4500 ఇస్తానన్న వారికి వెంటనే 4500 పెన్షన్ గృహ జ్యోతి పతకం రేషన్ కార్డు ఉన్నా రేషన్ కార్డు లేని అందరికీ ప్రతి ఒక్క కుటుంబానికి అమలు నిరుద్యోగులకు వెంటనే నాలుగు వేల నిరుద్యోగ భృతి అర్హులందరికీ బీడీ వృద్ధాప్య వితంతు అంగవైకల్యం వంటి వారికి కొత్త పెన్షన్లు మంజూరు కళ్యాణ లక్ష్మీ పతకం భాగంగా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు స్కూటీ లు పంపిణీ దేవదాయ శాఖ భూములు మరియు కోరుట్ల పట్టణానికి చెందిన ప్రభుత్వ భూములను కబ్జాలకు




గురి అవుతున్న వాటిని కాపాడాలని మున్సిపల్ కి సంబంధించిన పది శాతం భూములను గుర్తించి అక్కడ బోర్డులు ఏర్పాటు చేయాలని

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను వెంటనే అమలు చేయాలని కుమ్మరి కుంట లక్ష్మణ్ కుంట చిలుక చెరువు తాళ్ళ చెరువు కబ్జాలకు గురి కాకుండా వాటి హద్దులు నిర్మించాలని పైన పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ డిమాండ్ చేశారు వినతి పత్రం అందజేసిన వారిలో బిజెవైఎం పట్టణ అధ్యక్షులు కలల సాయి చందు నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్మిత సబర్వాల్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలి

## మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు శివ కృష్ణ

**షణ్ముఖ వెలుగు మేడ్చల్ ప్రతినిధి జులై 25** స్మితా సబర్వాల్ మాటలు చట్టాలను కోర్టు తీర్పులను తప్పు పట్టే విధంగా ఉన్నాయని సమస్త వికలాంగుల మనో భావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయాని ముంబై కి చెందిన ప్రముఖ అంకాలజిస్ట్ సురేష్ అద్వానీ గురించి మీకు తెలుసా??? ఉత్తమ పార్లమెంటీరియన్ అవార్డు పొందిన జైపాల్ రెడ్డి గురించి మీకు తెలుసా??? సివిల్స్ మొదటి ర్యాంకర్ హీరా సింఘాల్ మీకు తెలియదా??? స్టీఫెన్ హాకింగ్ గురించి మీకు తెలుసా??? పైన తెలిపిన వారందరు దివ్యాంగులే ఒకొక్కరు ఒక్కొక్క నైపుణ్యంతో పట్టుదలతో ఉన్నతమైన పదవులు పొందడమే కాకుండ మీ లాంటి ఐఎఎస్ ఐపిఎస్ లకు ఆదర్శంగా నిలిచారని లక్షల మంది వికలాంగులు అద్భుత నైపుణ్యం కలిగి ఉన్నారని మెరుగు కృష్ణ గుర్తు చేశారు

జాతీయ రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ప్రత్యేక చట్టాలు రిజర్వేషన్లు కల్పిస్తున్న ఈ రోజుల్లో మీరు ఉన్నతమైన పదవిలో ఉండి ఇలాంటి వాఖ్యలు చేయడం సబబు కాదని అందచందాలను చూసి పదవులు ఇవ్వరు వారి తెలివి తేటలను వారి నైపుణ్యాన్ని చూసి పదవులు ఇవ్వడం జరుగుతుందని .2016 వికలాంగుల చట్టం ప్రకారం స్మీత సబర్వాల్ యావత్తు వికలాంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు స్మిత సబర్వాల్ ను క్షమాపణలు కోరిక



వారిలో కిరణ్ గుత్తికొండ మెరుగు శివ క్రిష్ణ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రమీల పి రంజిత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలకు అనుకూలంగా అత్యుత్తమ వృత్తి పరులను

# తయారు చేయడమే విశ్వవిశ్వాని గ్రూపు లక్ష్యం..

**తూము కుంట లో ఘనంగా వివిఐఎస్ఎమ్ పిజిడిఎం 2024- 26 బ్యాచ్ ప్రారంభోత్సవం వేడుకలు**






**షణ్ముఖ వెలుగు మేడ్చల్ ప్రతినిధి జులై 25** తమ కళాశాలలో విద్యార్థులను పరిశ్రమలకు అనుకూలంగా అత్యుత్తమ వృత్తి పరులను తయారు చేయడమే విశ్వవిశ్వాని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సిస్టం అండ్ మేనేజ్ మెంట్ ( వివిఐ ఎస్ ఎం ) గ్రూప్ లక్ష్యమని అధ్యక్షుడు జి.ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం శామీర్ పేట మండలం తూము కుంట పరిధిలోని విశ్వవిశ్వా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిస్టం అండ్ మేనేజ్ మెంట్ కళాశాలలో 2024-26 పి జి డి ఎం బ్యాచ్ ప్రారంభ వేడుకలను ఆ కళాశాల గ్రూపు అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో పిజిడిఎం కోర్సు విద్యార్థులకు ఎంతో చిత్తశుద్ధి గా స్కిల్స్ నేర్పిస్తున్నామని వివరించారు.విద్యార్థులకు ప్రత్యేక జ్ఞానాన్ని ముఖ్యమైన నైపుణ్యాలను మెరుగు పరచడం బలమైన సామర్థ్యాలు అభివృద్ధి పరుస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సమాజం పై సానుకూల ప్రభావం చూపగల సమగ్ర వ్యక్తులను పోషించడం లో తమ కళాశాల పాత్ర ఎంతగానో ఉందని ఆయన తెలిపారు. తమ కళాశాలలో ప్రారంభించిన పి జి ఎం నూతన బ్యాచ్ విద్యార్థులకు నైతిక నాయకులుగా వ్యాపార ప్రపంచానికి విశేషంగా సహకరించగల సత్తా ఉన్న వారీగా రూపాంతరం చెందుతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.కాగా ఈ వేడుకల సందర్భంగా కళాశాలకు చెందిన నూతన ప్రచురణ పుస్తకాలను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిజిడిఎం డైరెక్టర్ డాక్టర్ లక్ష్మణ్ కుమార్ అసోసియేషన్ డీన్ జయశ్రీ అధ్యాపకులు విద్యార్థులు పూర్వ విద్యార్థులు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## చౌల మద్దిలో బోనమెత్తిన జువ్వాడి నర్సింగరావు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జూలై 25** మెట్ పల్లి మండలం చౌలమద్ది గ్రామంలో శ్రీ వెంకటేశ్వర సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలతో మొక్కులు చెల్లించిన కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ జువ్వాడి నర్సింగ్ రావు పాల్గొని బోనం ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి గడ్డం రాజేందర్ చౌలమద్ది గ్రామ మాజీ సర్పంచ్ లింగారెడ్డి వెంకటేశ్వర సంఘం అధ్యక్షులు రేగుంట రాజు అలలా ప్రసాద్ రాములు శేఖర్ శ్రీనివాస్ నరేష్ రవి లక్ష్మి రాజం గట్టయ్య శ్రీనివాస్ మురళి గంగారాం చిన్నయ్య వాసాల వినయ్ జి చందర్ హరీష్ వెంకీ రాజు మహిళలు వనిత లక్ష్మి వర సుగుణ తదితరులతో పాటు అధిక సంఖ్య లో మహిళలు పాల్గొన్నారు



## రైతులు కొత్త రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

**అడ్డ గూడూరు పిఎ సిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జులై 25** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు లక్షల రుణమాఫీలో భాగంగా ఇటీవల రుణమాఫీ అయిన రైతులు కొత్తగా పాసు బుక్కు వచ్చిన రైతులు కొత్త రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని అడ్డగూడూరు పిఎస్ సిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పి ఎస్ ఎస్ చైర్మన్ మాట్లాడుతూ అడ్డగూడూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం లో సభ్యత్వం ఉన్న రైతులకు ఎకరానికి 45000 /- రూపాయల రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు . జూలై 31 లోపు లక్షన్నర ఉన్న రైతులకు రుణమాఫీ ఆగస్టు 15 వరకు రెండు లక్షల ఉన్న రైతులకు రుణమాఫీ అవుతుందని తెలిపారు. అదేవిధంగా రైతు బీమా కోసం రైతులు 28 జూన్ 2024 లోపు కొత్తగా పట్టాదారు పాస్ బుక్ వచ్చిన రైతులు 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలు గల రైతులు ఆగస్టు 5 2024 వరకు వ్యవసాయ కార్యాలయంలో రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

## మదీనా గూడ లో వాచ్‌మెన్ సాలోజిపల్లి గ్రామానికి ఎర్రోళ్ల పోచయ్య అదృశ్యం



**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి జులై 25** బయటకి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది ఎస్సై మాణిక్యం కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి టేక్మాల్ మండల పరిధిలోని సాలోజిపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల పోచయ్య మూడు నెలల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చాడు మదీనా గూడ రామకృష్ణ నగర్ లో మూడు నెలల నుండి ఉంటూ వాచ్ మెన్ గా పని చేస్తున్నాడు ఈనెల 8న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన తిరిగి రాలేదు కుటుంబ సభ్యులు అతడి కోసం బంధువుల వద్ద గాలించినా ఆచూకీ తెలియ రాలేదు చేసేది ఏమీ లేక అతడి భార్య ఎర్రోళ్ల సరిత మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## వంద పడకల ఆసుపత్రి సాధనకై జులై 29న జరిగే మహా ధర్నా ను జయప్రదం చేయండి

**అఖిలపక్ష నాయకుల విజ్ఞప్తి**



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి జూలై 25** తిరుమలాయపాలెం మండల కేంద్రానికి మంజూరైన వంద పడకల ఆసుపత్రిని తిరుమలాయపాలెం మండల కేంద్రంలోనే కొనసాగించాలని కోరుతూ మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు 29వ తారీఖున జరిగే మహా ధర్నాకు మండల ప్రజలు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు తరలిరి రావాలని అఖిలపక్షాల నాయకుల పిలుపునిచ్చారు మండల కేంద్రంలో వంద పడకలో ఆసుపత్రి 2023 ఆగస్టులో మంజూరైందని ఈ ఆసుపత్రిని కూసుమంచి తరలించాలన్న ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని కోరుతూ గత వారం రోజులుగా అనేక రూపాల్లో అఖిల పక్ష నాయకులు ఆందోళన నిర్వహిస్తున్నారు. రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి ఈ యొక్క దీక్ష శిబిరాలను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ కొమ్ము పుల్లయ్య టిఆర్ఎస్ మండల నాయకులు గంటా కృష్ణ గుగ్గిల అశోక్ లు పాల్గొని గత వారం రోజులుగా అఖిలపక్ష నాయకులు ఉద్యమం చేస్తున్నా ఈ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టు గా లేదని ఈ సమస్యను పట్టించుకున్న నాధుడు లేదని ఇప్పటికైనా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఈ నెల 29వ తారీఖున మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ ధర్నాకు వేలాది మంది ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు యొక్క ధర్నా కార్యక్రమం సంబంధించి గ్రామ గ్రామాన ప్రజలందరినీ చైతన్యవంతం చేసి గ్రూపు మీటింగ్ ల ద్వారా బైకు ప్రచారం ద్వారా ఈ కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఎండగడుతున్నట్లు వారు తెలిపారు ఈ మహా ధర్నాలోపు మంత్రి స్పందించకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కొలిచలం స్వామి పద్మనాభుల సుధాకర్ మద్దిలేని శ్రీను బియ్యంపి జిల్లా అధ్యక్షుడు మట్టి దుర్గాప్రసాద్ గొర్రెపాటి రమేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం బీఎస్పీ నాయకుల కొమ్ము పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల పట్టణంలో అతి పురాతన భవనాలకు మరమ్మత్తులు చేపట్టండి లేదా వెంటనే కూల్చి వేయండి

**మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి**



**షణ్ముఖ వెలుగు కోరుట్ల డివిజన్ ప్రతినిధి జులై 25** ఈ వర్షకాలం సీజన్ లో అతి పురాతన భవనాలు శిధిలావస్థలో ఉన్న భవనాల వలన ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయాలని లేదా మరమ్మతులు చేసుకోవాల్సిందిగా లేదా స్వచ్ఛందంగా అతి పురాతన కాలం భవనాలు కూల్చి వేయాల్సిందిగా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ జగిత్యాల జిల్లా కలెక్టర్ లు ఆదేశాలిస్తూ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని కోరుట్ల ప్రజలు గమనించి పురాతన భవనాల వలన ప్రాణ నష్టం జరుగకుండా మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com